VPA Chairperson, Dr M.Angamuthu, IAS have congratulated Traffic Manager & team for their exceptional efforts in achieving Highest ever throughput of 4,01,875 MTs since inception of VPA. He also appreciated the commendable efforts and cooperation extended by all HoD's in achieving this feat.



VISAKHAPATNAM PORT AUTHORITY
An ISO 9001, ISO 14001, ISO 45001 Certified & ISPS Compliant Port

## విశాలాంధ్ర

OFF

# సరుకు రవాణాలో పోర్టు ట్రస్టు మరో రికార్డు



విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు ట్రస్టు గత రికార్డులను అధిగమిస్తూ సరుకు రవాణాలో శనివారం సరికొత్త రికార్డును నెలకొల్పిందని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు తెలిపారు. విశాఖపట్నం పోర్టు ఆవిర్భవించిన తర్వాత ఒక్క రోజులో అత్యధిక సరుకు రవాణా చేసిన ఘనతను ఈనెల 17న సాధించిందన్నారు. 17వ తేదీన 4,01,875 మెట్రిక్ టన్నుల సరుకును 23 షిప్పుల నుంచి వివిధ బెర్త్‌లు ద్వారా హ్యాండిల్ చేసి గతంలో ఒక్క రోజులో చేసిన అత్యధిక సరుకు రవాణా రికార్డును తిరగరాసిందని తెలిపారు. ఈ ఏడాది మే 7వ తేదీన పోర్టులోని వివిధ బెర్త్‌ల ద్వారా 27 షిప్‌లో నుంచి చేసిన 3,78,760 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా ఇప్పటి వరకు ఒక్కరోజులో పోర్ట్ చేసిన అత్యధిక సరుకు రవాణాగా రికార్డులలో ఉందని, ఆ రికార్డును శనివారం అధిగమించి సరికొత్త రికార్డును నమోదు చేసిందని తెలిపారు. విశాఖపట్నం పోర్టు నూతన రికార్డులను సాధించటం పట్ల పోర్టు అథారిటీ చైర్మన్ డా. అంగముత్తు, పోర్టు ట్రాఫిక్ మేనేజర్ రత్న శేఖర్, సిబ్బందిని ప్రశంసించారు. ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగం సిబ్బందిని డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే, కార్యదర్శి టి.వేణుగోపాల్‌లు ప్రశంసించారు.




(విశాఖపట్నం, మేజర్‌న్యూస్)

, పోర్టు ట్రస్టు పాత రికార్డులను తిరగరాస్తు సరుకు రవాణాలో శనివారం సరికొత్త రికార్డును నెలకొల్పింది. విశాఖపట్నం పోర్టు ఆవిర్భవించిన తర్వాత ఒక్క రోజులో అత్యధిక సరుకు రవాణా చేసిన ఘనతను ఈనె17 సాధించింది. 4,01,875 మెట్రిక్ టన్నుల సరుకును 23 షిప్పుల నుంచి వివిధ బెర్త్ లు ద్వారా హ్యాండిల్ చేసి గతంలో ఒక్క రోజులో చేసిన అత్యధిక సరుకు రవాణా రికార్డును తిరగరాసింది. ఇంతకు మునుపు మే7న పోర్టులోని వివిధ బెర్త్ ల ద్వారా 27 షిప్ లో నుంచి చేసిన 3,78,760 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా ఇప్పటి వరకు ఒక్కరోజులో పోర్ట్ చేసిన అత్యధిక సరుకు రవాణా గ్రా రికార్డులలో ఉంది. విశాఖపట్నం పోర్టు నూతన రికార్డులను సాధించటం పట్ల పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు పోర్టు ట్రాఫిక్ మేనేజం (మిగతా 2వ పేజీలో)

2

# సరుకు రవాణాలో వైజాగ్ పోర్టు సరికొత్త రికార్డు

శ్రీ రత్న శేఖర్‌సిబ్బందిని ప్రశంసించారు. పోర్టు సిబ్బంది కలిసికట్టుగా పనిచేయటం ద్వారా మరిన్ని కొత్త రికార్డులను తిరగ రాయవచ్చని పోర్టు చైర్మన్ ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు.పోర్టు ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగం సిబ్బందిని డిప్యూటీ చైర్మన్ శ్రీ దుర్గేష్ కుమార్ దుబే , కార్యదర్శి శ్రీ టి. వేణుగోపాల్ లు ప్రశంసించారు